www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 18 ఏప్రిల్ 2023
5
తిరుపతి

శ్రీ చైతన్యలో అగ్నిమాపక అవగాహన సదస్సు

ప్రజాశక్తి-తిరుపతి సిటి: స్థానిక జిఎస్‌మాఢ వీధిలోని శ్రీచైతన్య పాఠశాలలో అగ్నిమాపక అవగాహన సదస్సును సోమవారం నిర్వహించారు. ఏప్రిల్ 14 నుంచి 21 వరకు నిర్వహిస్తున్న అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా జరిగిన సదస్సుల్లో అసిస్టెంట్ డిస్ట్రిక్ ఫైర్ ఆఫీసర్ కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ అగ్నిప్రమాదాలు జరిగినప్పడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రమాదాలు జరిగినప్పడు ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనే విషయాలపై ఫైర్‌డ్రిల్ ద్వారా తెలియజేశారు. పాఠశాల ఏజిఎం సురేష్, ప్రిన్సిపాల్ లక్ష్మీసుధ, డీన్ సురేష్, శివకుమార్ పాల్గొన్నారు.

ఫుట్‌పాత్ ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలి

కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నేతలు

ప్రజాశక్తి-తిరుపతి టౌన్: తిరుచానూరులో అమ్మవారి ఆలయ పరిసర ప్రాంతాలలో కాలువలను, ఫుట్‌పాత్‌లను ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సిపిఎం తిరుపతి రూరల్ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డికి వినతిపత్రం సమర్పించారు. జిల్లా నాయకులు ఎస్.జయచంద్ర, పి.సాయిలక్ష్మి, నాయకులు కె.సుమన్ మాట్లాడుతూ పంచాయతీపరిధిలో యథేచ్ఛగా ఆక్రమణలు, భూకబ్జాలు నిరంతరం జరుగుతున్నాయన్నారు. కోటి రూపాయల విలువ గల స్థలంలో భవన నిర్మాణాన్ని చేపట్టారని తెలిపారు. ఫుట్‌పాత్‌లను ఆక్రమించుకోవడం వల్ల భక్తులు రోడ్లపై నడిచే పరిస్థితని, ఏదైనా ప్రమాదవశాత్తు జరిగితే ఎవరు బాధ్యులని ప్రశ్నించారు. ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు.

'స్పందన' వినతులు గడువులోగా పరిష్కరించాలి : కలెక్టర్

'స్పందన' కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత కాల వ్యవధి లోపల ప్రజలు అందజేసిన అర్జీలకు అర్ధవంతంగా పరిష్కారం చూపాలని కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి ఆదేశించారు. సోమవారం 'స్పందన' కార్యక్రమంలో జేసీ డీకె బాలాజీతో కలిసి పాల్గొన్నారు. వీరితోపాటు డిఆర్‌ఒ శ్రీనివాసరావు, ఎస్‌డిసిలు కోదండ రామిరెడ్డి, భాస్కర్‌నాయుడు, శ్రీనివాసులు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ శ్రీలేఖ పాల్గొన్నారు. శాఖలవారీగా మొత్తం 119 అర్జీలు వచ్చాయి.

తోపుడుబండ్ల వ్యాపారుల సమస్యలు పరిష్కరించాలి : సిఐటియు

తిరుపతి నగరంలో తోపుడుబండ్ల వ్యాపారుల సమస్యలను పరిష్కరించాలని కమిషనర్ హరితకు సిఐటియు నేతలు వినతిపత్రం అందజేశారు. సిపిఎం నగర కార్యదర్శి టి.సుబ్రమణ్యం, సిఐటియు నగర అధ్యక్ష కార్యదర్శులు పి.మునిరాజా, కె.వేణుగోపాల్, తోపుడుబండ్ల వ్యాపారుల యూనియన్ జిల్లా కార్యదర్శి పి.బుజ్జి మాట్లాడుతూ నాలుగునెలల క్రితం 'స్పందన' కార్యక్రమంలో తోపుడుబండ్ల వ్యాపారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, అక్రమ గేటు వసూళ్లు ఆపాలని, స్ట్రీట్ వెండింగ్ జోన్లు ఏర్పాటు చేయాలని కోరినా పట్టించుకోలేదన్నారు. కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు అధికార పార్టీ అండతో దందాలకు పాల్పడుతున్నారని వాపోయారు. తోపుడుబండ్ల వ్యాపారులకు ప్రత్యేకంగా షాపులు నిర్మించి ఇవ్వాలని, ముద్ర లోన్లు ఇవ్వాలని కోరారు. కమిషనర్ స్పందిస్తూ అధికారులతో సమావేశమై, సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

కనీస వేతనం రూ.20 వేలు ఇవ్వాలి

సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిమాండ్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

ప్రయివేటు కర్మాగారాల్లో పని చేస్తున్న వేతన జీవులకు కనీస వేతనంగా రూ.20 వేలు ఇవ్వాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ నర్సింగ రావు డిమాండ్ చేశారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో ఆయన సోమవారం ఆ సంఘం ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రైవేటు పరిశ్రమల యాజమాన్యాలు కార్మికుల శ్రమను దోచుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వారి వద్ద అదనపు పని గంటలు చేయించుకుని అత్తెసురు వేతనాలతో సరిపెడుతున్నారని మండిపడ్డారు. తిరుపతి జిల్లా వ్యాప్తంగా వందల సంఖ్యలో ప్రైవేటు కర్మాగారాలున్నాయనీ, వాటిల్లో పనిచేస్తున్న వేతన జీవుల కష్టాన్ని దోచుకోవడమే కాకుండా, మహిళా కార్మికులపై కొన్ని యాజమాన్యాలు లైంగిక వేధింపులకు పాల్పడుతున్నాయంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్న సుప్రీమ్ ఆదేశాలను ఏ కర్మాగారమూ ఖాతరు చేయడం లేదని వాపోయారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల వల్లే ప్రైవేటు పరిశ్రమల యాజమాన్యాలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయని ధ్వజమెత్తారు. మ్యాన్‌పవర్ పేరుతో ఏజెన్సీలు, కాంట్రాక్టర్లు, దళారులు కార్మికుల శ్రమను దోచుకుంటుండగా, యాజమాన్యాలు ఈఎస్‌ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించకుండా మొండి చేయి చూపుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగం, ఉపాధి, అభివద్ధి పేరిట పేదలు, ప్రభుత్వ భూముల్లో పురుడు పోసుకుంటున్న పరిశ్రమలు తీరా వారిపైనే పెత్తనం చేసే స్థాయికి చేరుకుంటుండటం బాధాకరమన్నారు. ఈసిఎల్ పరిశ్రమ తీరే ఇందుకు నిదర్శనం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి ప్రైవేటు కర్మాగారాల యాజమాన్యాల కదలికలపై ఓ కన్నేసి, వేతన జీవులకు కనీస వేతన చట్టం ప్రకారం రూ.20 వేలు అందేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి, ఉపాధ్యక్షుడు అంగేరి పుల్లయ్య, వందవాసి నాగరాజు, గంధం మణి, పెనగడం గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న సిహెచ్ నర్సింగరావు

నేటినుంచి పారిశుధ్య కార్మికుల సమ్మె

ప్రజాశక్తి -గూడూరు

గూడూరు మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ కార్మిక సంఘ (సిఐటియు అనుబంధం)నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం గూడూరు ఆర్డీవో కార్యాలయంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులు ఏఓ. స్వర్ణకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ శాఖలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు మాస్కులు, గ్లౌజులు, పనిముట్లు అందజేయలేదన్నారు. కార్మికుల ఆరోగ్య భద్రతకు సంబంధించి ఈఎస్‌ఐ కార్డులు మంజూరు చేయాలన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. నేటి ధరలకు అనుగుణంగా కనీస వేతనం ఇవ్వాలన్నారు. మతి చెందిన కార్మికుల స్థానంలో వారి కటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులకు సకాలంలో పనిముట్లు అందించాలన్నారు. కార్మికులకు రెయిన్‌కోట్లు ఇవ్వాలన్నారు. కార్మికులపై వేధింపులు ఆపాలన్నారు. కార్మికులకు క్యాజువల్‌లీవ్ ఇవ్వాలన్నారు. ఆప్కాస్ నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎన్నో ఏళ్లుగా పోరాడుతున్నా ఫలితం లేదన్నారు. సమానపనికి సమాన వేతనం ఇస్తామని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి హామీ నేటికీ నెరవేరలేదన్నారు. హెల్త్ అలవెన్స్ బకాయిలు ఇవ్వటం లేదని, జీతాలు సక్రమంగా ఇవ్వటం లేదని, 60ఏళ్లు దాటిన వారికి ఎలాంటి బెనిఫిట్స్ ఇవ్వకుండా ఇంటికి పంపించేస్తున్నారని, వారి స్థానంలో పనిలోకి తీసుకున్న వారసులకు కొన్ని నెలలుగా వేతనాలు ఇవ్వటం లేదన్నారు. ఈ నేపథ్యంలో 18వ తేదీ నుంచి సమ్మెకు వెళుతున్నట్లు గూడూరు మున్సిపల్ కార్మికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం. కార్యదర్శి జోగి శివయ్య, ఆటో యూనియన్ కార్యదర్శి బి.వి రవణయ్య, జిల్లా మున్సిపల్ కార్యదర్శి బి. గోపీనాథ్, గూడూరు పట్టణ కార్యదర్శి బి. ప్రసాద్, ఎ. శాంతి వర్ధన్, ఎ. శివరామయ్య ,టి.మహేష్, ఆర్. ఆనంద్, సిహెచ్. మహేష్, జి.మణి, బి.మురళి పాల్గొన్నారు.

రైల్వే ప్రయాణికులకు విజ్ఞప్తి..

అనౌన్స్‌మెంట్ 'ప్రైవేట్' కూత..?

- ఇప్పటికే కొన్ని విభాగాలు ప్రైవేట్‌పరం
- రూ.200కోట్ల ఆదాయం 'సమర్పయామి'
- అభివృద్ధి చేసి అమ్మకానికి తిరుపతి రైల్వేస్టేషన్
- రెండేళ్ల క్రితమే ప్రారంభమైనా 'కోవిడ్'తో వెనక్కి

ప్రజాశక్తి-తిరుపతి టౌన్

అంతర్జాతీయ రైల్వేస్టేషన్‌గా తీర్చిదిద్దుతామన్న మోడీ మాటలేమో గానీ, రూ.200 కోట్ల ఆదాయం వచ్చే తిరుపతి రైల్వేస్టేషన్‌ను ముక్కలు ముక్కలుగా చేసి అప్పనంగా ప్రైవేట్‌వారికి కట్టబెట్టేస్తున్నారు. ఏడాదికి 200 కోట్ల ఆదాయం వచ్చే స్టేషన్‌లో ఇప్పటికే కొన్ని విభాగాలు చాపకింద నీరులా ప్రైవేట్‌పరం చేసేవారు. త్వరలోనే అనౌన్స్‌మెంట్ విభాగాన్ని అదేదారిలో మళ్లించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. తిరుమల శ్రీవారి చెంతకు పెద్దసంఖ్యలో యాత్రికులు వచ్చి పోయే స్టేషన్‌లో ఇక భక్తుల భద్రత 'శ్రీవారికే' ఎరుక. కోవిడ్ కారణంతో దేశవ్యాప్తంగా రైళ్లను రద్దు చేశారు. దీంతో ప్రైవేట్ కంపెనీలు ఎక్కడ తమకు నష్టాలు వస్తాయోననే భయంతో వెనక్కి వెళ్లారు. కోవిడ్ తగ్గుముఖం పట్టడంతో మళ్లీ ప్రైవేట్ కంపెనీలకు కట్టబెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయి. రైల్వేయూనియన్లు, ప్రతిపక్షాలు వ్యతిరేకిస్తున్నా కేంద్రం పట్టించుకునే పరిస్థితి లేదు.

తిరుపతి రైల్వేస్టేషన్ ఎపుడూ యాత్రికులతో రద్దీగా ఉంటోంది. రోజుకు 50-60 వేలమంది రాకపోకలు సాగిస్తుంటారు. తిరుపతిలో ఎక్కువమంది ప్రభుత్వ ఉద్యోగులు నివాసం ఉండే ప్రాంతం. ఈ స్టేషన్‌కు రోజుకు 30-35 లక్షలు పైగా ఆదాయం వస్తుంది. ఏడాదికి రూ.200 కోట్లపైనే ఆదాయం ఉంటుంది. ఐదు ప్లాట్‌ఫామ్‌లు ఉన్నాయి. ఇటు చెన్నయ్‌కి, అటు బెంగుళూరుకు మధ్యలో ఉండడంతో రోజుకు 40 సూపర్‌ఫాస్ట్ రైళ్లు, 30 ఎక్స్‌ప్రెస్ రైళ్లు, 28 ప్యాసింజర్ రైళ్లతో పాటు వారాంతపు రైళ్లు దాదాపు 20పైగా నడుస్తున్నాయి. వారాంతపు సెలవు రోజుల్లో తిరుపతి రైల్వేస్టేషన్ ఇసుకవేస్తే రాలనంతగా కిక్కిరిసి ఉంటుంది. శ్రీవారి బ్రహ్మోత్సవాలు, దసరా సెలవులు, సంక్రాంతి, వేసవి సెలవులు, దీపావళి సెలవులు వస్తే రైళ్లల్లో సీటు దొరకడం కష్టం. యుపిఏ హయాంలో ఈ స్టేషన్‌ను వరల్డ్‌క్లాస్ రైల్వేస్టేషన్‌గా ప్రకటించారు. ఎన్‌డిఎ హయాంలో ప్రైవేట్‌పరం చేయడానికి పూనుకున్నారు. వామపక్షాలు, రైల్వే యూనియన్లు ప్రైవేటీకరణను ఎంత వ్యతిరేకించినా పట్టించుకోకుండా అంచెలంచెలుగా అనుకున్నది చేస్తూనే ఉంది కేంద్రం.

ప్రైవేట్‌పరం అయిన విభాగాలివే..!

ఇప్పటికే పారిశుధ్యం పనులు ప్రైవేట్‌పరం చేశారు. క్యారేజ్ అండ్ వ్యాగెన్స్ విభాగం ప్రైవేట్‌పరం అయ్యింది. ఏసీ బెర్తులకు బెడ్‌షీట్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టారు. సూపర్‌ఫాస్ట్ రైళ్లలో ఉండే ఫ్యాంటికార్ (ఆహారం తయారు చేసి ప్రయాణికులకు పంపిణీ చేయడం) ప్రైవేట్‌కు అప్పగించారు. ప్రయాణికుల విశ్రాంతి గదుల నిర్వహణ ప్రైవేట్ కంపెనీలకు ఇచ్చేశారు. ఏసీ మెకానిక్ కూడా రైల్వే పరిధిలో లేదు. ఎస్కలేటర్ నిర్వహణ ప్రైవేట్ కంపెనీలకు ఇచ్చారు. జనరల్ టికెట్ బుకింగ్ కౌంటర్ ఓ ప్రైవేట్‌సంస్థ నిర్వహిస్తోంది. ఒక టికెట్‌పై రూపాయి అదనంగా తీసుకుంటారు. త్వరలోనే ప్రయాణికుల విచారణ కేంద్రం ప్రైవేట్‌పరం కానుంది.

దక్షిణం వైపు అభివృద్ధిలోనూ ప్రైవేట్ సంస్థలు

తిరుపతి రైల్వేస్టేషన్ తూర్పు వైపు ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉండడంతో దక్షిణం వైపు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇందులో పిపిపి పద్ధతిలో పనులు చేస్తున్నారు. వీటితో పాటు ఆరో నంబర్ ప్లాట్‌ఫాం పనులు జరుగుతున్నాయి. దాదాపు రూ.250 కోట్లతో పనులు జరుగుతున్నాయి. మరో ఏడాదిలో ఈ పనులు పూర్తయ్యే అవకాశం ఉంది. దక్షిణం వైపు ప్రయాణికులకు హోటళ్లతో పాటు కారు పార్కింగ్, ఇతర కార్యక్రమాలూ ప్రైవేట్ సంస్థలకు అప్పగించనున్నారు. రెండేళ్ల క్రితమే తిరుపతి రైల్వేస్టేషన్‌ను ప్రైవేట్ కంపెనీలకు ఇచ్చేందుకు రైల్వేశాఖ ప్రయత్నాలు చేసింది. అయితే కోవిడ్ సమయంలో ప్రైవేట్ కంపెనీలు 'నష్టాలు చవిచూడాల్సి వస్తుందని' వెనక్కి తగ్గడం గమనార్హం. కోవిడ్ తగ్గుమొహం పట్టడంతో కేంద్రం మళ్లీ 'ప్రైవేట్'జపం ప్రారంభించింది.

'కార్పొరేట్'కు ప్రభుత్వసంస్థలు ధారాదత్తం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: 'దేశంలో ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేస్తున్న మోడీ పాలనను సాగనంపుదాం' అని సిపిఐ, సిపిఎం నాయకులు స్పష్టం చేశారు. సోమవారం జీవకోన ప్రాంతంలో వామపక్షాల ఆధ్వర్యంలో ' మోడీని గద్దె దించండి - దేశాన్ని కాపాడండి' నినాదంతో నాలుగోరోజు పాదయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ. రామానాయుడు, సిపిఐ, ,సిపిఎం జిల్లా కార్యదర్శులు వందవాసి నాగరాజు, పి మురళి మాట్లాడుతూ నరేంద్ర మోడీ తొమ్మిదేళ్ల పాలనలో దళితుల మీద దాడులు పెరిగిపోయాయని, దేశంలో ప్రజాస్వామ్యాన్ని , లౌకిక వ్యవస్థను విచ్ఛిన్నం చేశారని వాపోయారు. దేశంలో ప్రభుత్వ సంస్థలన్నీ కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేయడంతో నిరుద్యోగ బతకులు అగాధంలోకి జారిపోతున్నాయని అన్నారు. రాజ్యాంగబద్ధంగా నిర్మితమైన న్యాయవ్యవస్థను, సిబిఐ, ఎన్నికల కమిషన్‌ను వారి గుప్పెట్లో పెట్టుకొని గొంతెత్తిన వారిపై అక్రమ కేసులు బనాయించి కొంతమందిని జైల్లో పెట్టి, మరి కొందరిని ఎన్నికలకు దూరం చేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే పద్ధతిలో మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తోందని వాపోయారు. మన రాష్ట్రానికి మోడీ ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందని ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా, పోలవరానికి పూర్తిస్థాయిలో నిధులు, రాజధాని నిర్మాణం, రాయలసీమ ఉత్తరాంధ్ర ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ, విభజన చట్టంలో పేర్కొన్న అన్ని హామీలను పరిష్కారం చేస్తామని చెప్పిన బిజెపి ప్రభుత్వం వీటిలో ఏ ఒక్కటీ అమలు చేయలేదని దుయ్యబద్దారు. విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ చేస్తున్న మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈ రాష్ట్రంలో వైసిపి ,తెలుగుదేశం, జనసేన పార్టీలు మాట్లాడకుండా మోడీకి భజన చేస్తున్నాయని అన్నారు.. ఈ కార్యక్రమంలో సిపిఐ ,సిపిఎం నగర కార్యదర్శులు విశ్వనాధ్, సుబ్రహ్మణ్యం, నాయకులు కే రాధాకష్ణ, బండి చలపతి, ఉదయ్ కుమార్ ఎండి రవి, గోవిందస్వామి, రామచంద్రయ్య ,కాలయ్య, రామకష్ణ, మాధవ్,బుజ్జి, వేణు, ముని రాజా, రాధాకష్ణ, ఎన్ డి శ్రీను, చిన్న, మల్లికార్జునరావు పాల్గొన్నారు.

గూడూరు టౌన్‌లో.. దేశ భవిష్యత్‌ను అంధకారంలో నెట్టివేస్తున్న నరేంద్రమోడీని ఇంటికి సాగనంపాలని సిపిఎం, సిపిఐ నేతలు పిలుపునిచ్చారు. ప్రచారభేరి పాదయాత్ర సోమవారం జెవి శ్రామికనగర్ నుంచి బీసీ, ఎస్‌టి కాలనీ వరకూ సాగింది. దేశ ఆర్థిక వ్యవస్థకు కీలకంగా ఉన్న కార్మికవర్గాన్ని అణచివేయడంతో పారిశ్రామికాభివృద్ధి కుంటుపడే ప్రమాదం ఉందన్నారు. నాయకులు జోగి శివకుమార్, టి.వెకంటరామిరెడ్డి, బివి రమణయ్య, వెంకట్రావు, బి.చంద్రయ్య, అడపాల ప్రసాద్, ఎస్.సురేష్ పాల్గొన్నారు.

తాళపత్ర గ్రంథాలు భద్రపరచాలి: ఈవో

అధికారులతో సమీక్షిస్తున్న ఈవో

ప్రజాశక్తి-తిరుపతి సిటి: టిటిడి ఆధ్వర్యంలో నడుస్తున్న మ్యాన్ స్క్రిప్ట్ ప్రాజెక్టులో స్కాన్ చేసిన తాళపత్ర గ్రంథాలు 500 ఏళ్లు గడిచిన చెక్కు చెదరని విధంగా భద్రపరచాలని టిటిడి ఈవో ఎవి.ధర్మారెడ్డి సూచించారు. ఇందుకు అవసరమైన అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించాలని అధికారులకు సూచించారు. మ్యాన్‌స్క్రిప్ట్ ప్రగతిపై సోమవారం జరిగిన సమీక్షలో నెల రోజులుగా జరిగిన ప్రాజెక్టు పనులపై అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఈవోకు వివరించారు. ఈ సందర్భంగా ఈవో ధర్మారెడ్డి మాట్లాడుతూ వేద విశ్వవిద్యాలయంలో నడుస్తున్న మ్యాన్ స్క్రిప్ట్ ప్రాజెక్టుకు జాతీయ మ్యాన్‌స్క్రిప్ట్ మిసన్‌తో అవగాహన ఉందన్నారు. తాళపత్ర గ్రంథాలను భద్రపరచడం, గ్రంథీకరణ చేయడం లాంటి పనుల్లో వారి సహకారం తీసుకోవాలని సూచించారు. పురావస్తు శాఖ, ఎస్‌వియు, జాతీయ సంస్కృత యూనివర్శిటీ నుండి తెచ్చిన వేలాది తాళపత్ర గ్రంథాలను స్కాన్ చేసి వాటిని స్కాలర్స్ ద్వారా గ్రంధీకరణ చేయాలన్నారు. ఇందులో సమాజానికి బాగా ఉపయోపడే వాటిని ఎంపిక చేసి పుస్తకరూపంలో అందుబాటులోకి తేవాలని ఈవో సూచించారు. తాళపత్ర గ్రంథాలకు సంబంధించిన వివరణాత్మక క్యాటలాగ్స్ తయారు చేయాలన్నారు. స్కాన్ చేసిన తాళపత్రాలన్నీ సర్వర్‌లో నిక్షిప్తం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. తాళ్లపత్ర గ్రంథాలను భద్రపరచడానికి సనాతన జీవన ట్రస్ట్ ఆర్థిక సహకారంతో వేద విశ్వవిద్యాలయంలో ఒక భవనం నిర్మించేలా ఏర్పాటు చేయాలన్నారు. వేద విశ్వవిద్యాలయం ఉప కులపతి ఇకపై ఈ ప్రాజక్టుకు డైరెక్టరుగా వ్యవహరిస్తారని ఈవో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జేఈవో సదా బార్గవి, విసి ఆచార్య రాణి సదాశివమూర్తి, శశిధర్, విజయలక్ష్మీ, రాధేశ్యాం తదితరులు పాల్గొన్నారు.

'గంగమ్మ' జాతరను ఘనంగా నిర్వహించాలి : కలెక్టర్

జాతర ఏర్పాట్లపై అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: శ్రీ తాతయ్య గుంట గంగమ్మ జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించిన సందర్భంగా మే నెలలో నిర్వహించే జాతరను ఘనంగా జరపాలని కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి అన్నారు. సోమవారం మధ్యాహ్నం కలెక్టరేట్ ఛాంబర్ నందు కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి చొరవతో రాష్ట్ర ప్రభుత్వం శ్రీ తాతయ్య గుంట గంగమ్మ జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించిన నేపథ్యంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనే అవకాశం ఉందని, దానికి అనుగుణంగా రద్దీ దష్ట్యా అన్ని శాఖలు సమన్వయంతో అప్రమత్తంగా పని చేయాలని సూచించారు. క్యూ నియంత్రణ, కంట్రోల్ రూం ఏర్పాటుతో పర్యవేక్షణ, పార్కింగ్, శానిటేషన్ నిర్వహణ, సాంస్కతిక కార్యక్రమాల నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ, పోలీస్ బందోబస్తు, మెడికల్ క్యాంపులు ఏర్పాటు, అంబులెన్స్‌లు, 108 వాహనాల ఏర్పాటు అందుబాటులో ఉంచడం హాస్పిటల్ లకు మ్యాపింగ్ చేయడం, తాగు నీరు ఏర్పాటు, విద్యుత్తు సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని, ఫైర్ సేఫ్టీ, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ అనౌన్స్మెంట్, జాతర ప్రాశస్త్యం ప్రాపగండ తదితర అంశాలపై ప్రణాళికలు సిద్ధం కావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. శానిటేషన్, పబ్లిక్ టాయ్లెట్లు ఏర్పాటుకు మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. సిసి కెమెరాల ఏర్పాటుతో కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి పర్యవేక్షించేలా ఏర్పాటు ఉండాలని తెలిపారు. మే 1 నుండి 5 వరకు కుంభాభిషేకం నిర్వహణ ఉంటుందని, 5 వ తేదీన ప్రముఖులు వచ్చే అవకాశం ఉందని గంగమ్మ గుడి కార్య నిర్వహణ అధికారి మునికష్ణ తెలిపారు. 7న సహస్ర కలశాభిషేకం ఉంటుందని అన్నారు. మే 9 నుండి 17 వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలు ఉంటాయని, అందులో 13న సారె సమర్పణ, 14న మాతంగి వేషం, 16 న గంగ జాతర ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో జేసి డికే బాలాజీ, తిరుపతి నగరపాలక కమిషనర్ హరిత, డిఆర్‌ఓ శ్రీనివాసరావు, తిరుపతి ఆర్‌డిఓ కనక నరసారెడ్డి, ఎస్ డి సి భాస్కర్ నాయుడు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ శ్రీ లేఖ, జిల్లా అగ్నిమాపక అధికారి రమణయ్య పాల్గొన్నారు.

రాష్ట్రంలో 'క్రోమా' కేంద్రాలు విస్తరణ

ప్రజాశక్తి-తిరుపతి సిటి

దేశంలో టాటాగ్రూప్‌కు చెందిన, ఎక్కువ మంది అభిమానించే ఓమ్నీచానెల్ ఎలక్ట్రానిక్స్ రిటైలర్ క్రోమా రాష్ట్రంలో తమ కార్యకలాపాలను మరింతగా విస్తరించింది. రాష్ట్రంలో విజయవాడ, ఒంగోలు, మదనపల్లిలో మరో మూడు కేంద్రాలను ప్రారంభించింది. ఈ సందర్భంగా క్రోమా ఇన్ఫినిటి రిటైల్ లిమిటెడ్ ఎండి, సిఈవో అవిజిత్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనంగా ఎనికెపాడు(విజయవాడ), మదనపల్లి, ఒంగోలులో ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. రిటైల్ కార్యక్రమాలు విస్తరించడం ద్వారా వినియోగదారులకు మరింత సన్నిహితంగా చేరుతామన్నారు. తమ అత్యున్నత శ్రేణి, వినూత్నమైన ఉత్పత్తులకు ఆఫర్లను అందిస్తున్నామన్నారు. విజయవాడ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న పది నగరాల్లో ఒకటని, మదనపల్లి ఆర్థిక వ్యవస్థ వ్యవసాయంపై ఆధారపడి ఉందని తెలిపారు. ఆసియాలోనే అతిపెద్ద టమోటా మార్కెట్ ఇక్కడ ఉంది. అభివృద్ధి చెందుతున్న విద్యాకేంద్రం కూడా. ఒంగోలు ఇక్కడ ప్రాథమిక పరిశ్రమ వ్యవసాయం, అత్యద్భుతమైన బీచ్‌లతో, పురాతన దేవాలయాలు ఉన్నాయి. అలాంటి ప్రాంతాల్లో నూతన కేంద్రాలు ఏర్పాటు చేసి, తమ ఉత్పత్తులను వినియోగదారులకు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ఈ స్టోర్లలో 550కుపైగా బ్రాండ్లు, 16వేలకు పైగా ఉత్పత్తులను అందిస్తున్నామని తెలిపారు. దీన్ని ప్రతి ఒకరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జాతీయస్థాయిలో శ్రీచైతన్య విజయం

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పుత్తూరు పట్టణంలోని శ్రీచైతన్య పాఠశాలలోని విద్యార్థులు ఒలంపియాడ్ పరీక్షలో జాతీయ స్థాయిలో ఘన విజయం సాధించారు. సోమవారం ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలను ముఖ్యఅతిథి రామకృష్ణ చేతుల మీదుగా తల్లిదండ్రుల సమక్షంలో అందించారు,. విద్యార్థులకు ల్యాప్‌టాప్, స్మార్ట్‌వాచ్, హెడ్‌సెట్, గోల్డ్ మెడల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీచైతన్య పాఠశాల ప్రిన్సిపల్ రవికిరణ్ మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి బహుమతులు పొందడం సంతోషకరమన్నారు. పాఠశాల ఏజీఎం డాక్టర్ శ్రీనివాసులు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర కోఆర్డినేటర్ బాలాజీ, ప్రిన్సిపల్ శరవణ, జోనల్ డీన్ తిరునాగరసు, ఉపాధ్యాయ బందం, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-కోట: నేటి యువత సేవారంగాల్లో ముందుండాలని అంబేద్కర్ యూత్ సభ్యులు, యువ నాయకులు మీజూరు చంద్రప్రకాష్ అన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ జయంతి వేడుకలలో భాగంగా సోమవారం కోట గ్రామానికి చెందిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో వాకాడు మండలం బాలిరెడ్డిపాళెం, ఆముదాలపాడు హరిజనవాడలోని ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మీజూరు చంద్ర ప్రకాష్ ఆధ్వర్యంలో పాస్టర్ జాషువా విద్యా సామాగ్రిని అందించారు. కార్యక్రమంలో హెడ్ మాస్టర్ మస్తానయ్య, అంబేద్కర్ యూత్ సభ్యులు కిషోర్, కిరణ్, శివశంకర్, కిట్టు, విద్యార్థులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే గర్భిణుల సంక్షేమం

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి పద్మజ సూచించారు. సోమవారం కళ్యాణపురం ఎస్‌టీ కాలనీని అంగన్వాడీ కేంద్రాన్ని ఆమె సందర్శించి పిల్లలు, గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన పోషకాహారంపై వివరించారు. వేసవికాలంలో వేడి తీవ్రత నుంచి రక్షించుకోవడం కోసం ఎక్కువగా ద్రవ పదార్థాలైన మంచినీరు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు ఎక్కువగా తీసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకొని పిల్లలకు ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో సూపర్వైజర్ భారతి , అంగన్వాడీ కార్యకర్త, సహాయకురాలు పాల్గొన్నారు.

ఐఎన్‌టీఎస్‌వో పరీక్షల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గూడూరు టౌన్ : దేశవ్యాప్తంగా నిర్వహించే ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ లెవెల్-2 పోటీ పరీక్షల్లో శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన 270 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. సోమవారం గూడూరు పట్టణంలోని సనత్‌నగర్‌లోని శ్రీ చైతన్య పాఠశాలలో అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఎమ్మెల్సీ మేరిగ మురళి హాజరై విద్యార్థులను అభినందించి బహుమతులను అందించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ నేషనల్ ఒలం పియాడ్ పరీక్షలో గూడూరు శ్రీ చైతన్య పాఠశాల నుంచి అధిక సంఖ్యలో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం శ్రీకాంత్, ప్రిన్సిపల్ కోట శ్రీనివాసులు, డీన్‌లు హరిబ్రహ్మ యాదవ్, అప్సర్, కిరణ్మయి, మల్లికార్జున్ సింగ్ , ఊహ తదితరులు పాల్గొన్నారు.

సైకిల్ డిజైన్ పోటీల్లో ఎన్‌బీకేఆర్‌కు తృతీయ స్థానం

ప్రజాశక్తి-కోట: కోట మండలం విద్యానగర్ సొసైటీ ఆఫ్ ఆటోమోటివ్ ఇంజినీర్స్ ఇండియా, టి.ఐ సైకిల్స్ ఇండియా చెన్నై సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన బైసైకిల్ డిజైన్ కాంపిటీషన్ 2023లో ఎన్బీకేఆర్ ఇంజినీరింగ్ కళాశాల జట్టు జాతీయ స్థాయిలో తృతీయ బహుమతి కైవసం చేసుకున్నట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి.విజయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. అనంతరం విభాగాధిపతి డాక్టర్ సి.హెచ్.ఆర్ విక్రమ్‌కుమార్ మాట్లాడుతూ ఈ పోటీలో భాగంగా బైసైకిల్ డిజైన్ కాంపిటీషన్ (బి.డి.సి)రూల్ బుక్ నియమాలు అనుసరించి తమ విద్యార్థులు కంప్యూటర్ సాఫ్ట్‌వేర్‌లో డిజైన్ చేసి తమ వర్క్ షాప్‌లోనే సైకిల్‌ను తయారు చేసినట్లు తెలిపారు. ఎస్ఏఈ ఫ్యాకల్టీ అడ్వైజర్లు డాక్టర్ వై.అశోక్‌కుమార్‌రెడ్డి, ఎం.సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు టి.ఐ సైకిల్స్ చెన్నై వారు ఇండస్ట్రీ ఇంట్రన్‌షిప్ అవకాశాన్ని కల్పించినట్లు పేర్కొన్నారు. గెలుపొందిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ ఎన్.రామ్‌కుమార్‌రెడ్డి అభినందించారు.

వైసీపీ అబద్ధపు ప్రచారాలు మానుకోవాలి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వ్యాఖ్యలను వక్రీకరిస్తూ వైసీపీ నేతల అబద్ధపు ప్రచారాన్ని తిప్పి కొట్టాలని తిరుపతి పార్లమెంటు తెలుగు మహిళ అధ్యక్షురాలు చక్రాల ఉష కోరారు. ఈ మేరకు ఆమె సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. నారా లోకేష్ యువగళం పాదయాత్రలో భాగంగా నంద్యాల జిల్లాలో జరిగిన దళితుల సభలో మాట్లాడిన మాటలను వైసీపీ, ఆ పార్టీ దినపత్రిక ఉద్దేశపూర్వకంగా వక్రీకరించారన్నారు. అంకులప్ప అనే దళితుడు అంబేద్కర్ విదేశీ విద్యపై అడిగిన ప్రశ్నకు లోకేష్ చెప్పిన సమాధానాన్ని వక్రీకరిస్తూ దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. వైసీపీ పేటీయం బ్యాచ్ ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినా ప్రజలు నమ్మరన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించి వైసీపీని రాష్ట్రం నుంచి తరిమేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని వివరించారు.

పల్లెల్లో పడకేసిన అభివృద్ధి

- బదిలీలతో పలు పోస్టులు ఖాళీ
- కుంటుపడుతున్న అభివృద్ధి పనులు
- గ్రామాల్లో తొలగని మురుగు
- రోగాలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి-ఓజిలి: గ్రామాల్లో సమస్యలు పరిష్కరించే గ్రామస్థాయి అధికారుల పోస్టులు ఖాళీగా ఉండటంతో పల్లె ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంచాయతీ సిబ్బందిని సమన్వయం చేసి పారిశుధ్యం, తాగునీరు సమస్యలు తలెత్తకుండా చూడటంలో కీలకంగా వ్యవహరించాల్సిన గ్రామపంచాయతీ కార్యదర్శులు (డిడివోలు) పోస్టుల కొరత మండలంలో తీవ్రంగా వెంటాడుతుంది. పంచాయతీ కార్యదర్శులు బదిలీ అయ్యి ఇప్పటికే 9 నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు భర్తీ కాకపోవడం శోచనీయంగా మారింది. పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజినీర్ బదిలీ అయ్యి ఏడాది పైన గడుస్తున్నా ఆ స్థానంలో నూతన అసిస్టెంట్ ఇంజినీర్‌ను భర్తీ చేయకుండా నాలుగు మండలాలు కలిపి ఒకే ఒక పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజినీర్ తో కాలయాపన చేస్తున్నారు. గ్రామ సచివాలయాలకు సంబంధించి పదిమంది ఇంజినీరింగ్ అసిస్టెంట్లు , పదిమంది అగ్రికల్చర్ అసిస్టెంట్స్ ఉండాల్సి ఉండగా ప్రస్తుతం రెండు శాఖలకు సంబంధించి ఐదు ఐదు మంది చొప్పున సిబ్బందితో పని భారం మోపుతున్నారు. జిల్లా విభజన నేపథ్యంలో ఓజిలి మండలంలో 9 నెలల క్రితం ఉన్న 8 మంది పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీ విస్తరణ అధికారి, బదిలీ కావడంతో వారి స్థానంలో నూతన బాధ్యతలు చేపట్టకపోవడంతో ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా మండలంలో అభివద్ధి పనులు పడకేశాయి. మండల పరిధిలోని 26 పంచాయతీలకు పది సచివాలయాల్లో పదిమంది పంచాయతీ కార్యదర్శులు ఉండగా వీరిలో 8 మంది వివిధ ప్రాంతాలకు బదిలీ అయ్యారు. వీరి స్థానంలో ఇద్దరు మాత్రమే నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. మిగతా ఆరు పంచాయతీలకు ఇప్పటివరకు పంచాయతీ కార్యదర్శులు ఎవరూ మొగ్గుచూపుకపోవడంతో వారి స్థానాల్లో ఇన్చార్జి పరిపాలన కొనసాగిస్తున్నారు. దీంతో గ్రామాల్లో అభివృద్ధి పడకేస్తుందని గ్రామ ప్రజలు వాపోతున్నారు. పన్నుల వసూలు, అభివద్ధి పనుల పర్యవేక్షణ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, తాగునీటి సమస్యలు తదితర వాటికి పరిష్కారం చూపే బాధ్యత పంచాయతీ కార్యదర్శులదే. పోస్టులు ఖాళీగా ఉండటంతో ప్రస్తుతం ఉన్న నలుగురు పంచాయతీ కార్యదర్శులకు ఒక్కొక్కరికి రెండు, మూడు పంచాయతీలకు అదనపు బాధ్యతలు అప్పగించడంతో వారిపై పనిభారం పెరిగి ఒత్తిడికి లోనవుతున్నారు. దీంతో పూర్తి స్థాయిలో గ్రామాల్లో సమయాన్ని కేటాయించలేక పోతున్నారు. దీంతో ఇప్పటికే గ్రామాల్లో అనేక సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. అభివృద్ధి, పారిశుద్ధ్యం పనులు కుంటుపడుతున్నాయి. బదిలీలైన కార్యదర్శుల స్థానంలో నూతన కార్యదర్శులు బాధితులు చేపట్టకముందే గతంలో విధులు నిర్వహించిన కార్యదర్శులను ఉన్నఫలంగా బదిలీలు చేయడంపై మండలంలోని గ్రామ పల్లె ప్రజలు ఆగ్రహిస్తున్నారు.బదిలీలైన పంచాయతీ కార్యదర్శుల స్థానాల్లో నూతన కార్యదర్శులను తరగతినా నియమించాలని ఉన్నతాధికారులను ప్రజలు వేడుకుంటున్నారు.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం

ఖాళీగా ఉన్న ఉద్యోగుల పోస్టులపై ఇప్పటికే ఉన్నతాధికారుల దృష్టికి తెలియజేస్తున్నాం. పంచాయతీ కార్యదర్శులు (డిడివోలు) 6 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీరితోపాటు సచివాలయాల్లో ఇంజినీరింగ్ అసిస్టెంట్లు , అగ్రికల్చర్ అసిస్టెంట్లు , రెండు శాఖలకు సంబంధించి పది పోస్టులు భర్తీ చేయాల్సి ఉంది. వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగుల భర్తీపై ఉన్నత అధికారులకు తెలియజేశాం.

– వి.రజినీకాంత్, ఎంపీడీవో, ఓజిలి

రైతు భరోసా కేంద్రాల్లో నూతన వంగడాలు అందించాలి

ప్రజాశక్తి-క్యాంపస్: రాష్ట్రంలోని వరి, వేరుశనగ, కంది, ఇతర అపరాల పంటలలో నూతన రకాల విత్తనాలను రైతు భరోసా కేంద్రాలలో రైతులకు చేరవేయాలని రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు టి.తిరుపాల్‌రెడ్డి తెలిపారు. తిరుపతి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానంలో దక్షిణ మండల వ్యవసాయ పరిశోధన, విస్తరణ సలహా మండలి సమావేశం రెండు రోజుల ఖరీఫ్, రబీ సమావేశం సోమవారం నిర్వహించారు. కార్యక్రమాన్ని ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిశోధనా సంచాలకులు డా. ఎల్. ప్రశాంతి, విస్తరణ సంచాలకులు డా.ఎ. సుబ్బరామి రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ మరియు ఉద్యానవన శాఖ సలహాదారులు, దక్షిణ మండలంలోని 5 జిల్లాల వ్యవసాయ మండలి అధ్యక్షులు, దక్షిణ మండల సహ పరిశోధనా సంచాలకులు ప్రారంభించారు. కార్యక్రమంలో పరిశోధనా సంచాలకులు డా. ఎల్.ప్రశాంతి మాట్లాడుతూ గత సంవత్సరం పరిశోధన, విస్తరణ ఫలితాలను సమీక్షించి రాబోవు సంవత్సరానికి పరిశోధన, విస్తరణ కార్యాచరణ ప్రణాళిక రూపొందించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తునట్లు తెలిపారు. అగ్రి ఇంకుబేటర్లతో నానో టెక్నాలజీ, జీవన ఎరువులు, జీవ నియంత్రకాలు, విత్తనోత్పత్తి, వాణిజ్య రూపం దాల్చేలా సహాయ సహకారాలు విశ్వవిద్యాలయం అందిస్తుందని తెలిపారు. ప్రస్తుత కాలంలో వ్యవసాయ యాంత్రీకరణ ఆవశ్యకత తెలుపుతూ పత్తి తీయు యంత్రం, చెరకు కోత, మిరప కోత యంత్రాలను త్వరలో రైతులకు అందుబాటులోకి తెచ్చేందుకు కృషి జరుగుతోందన్నారు. డిజిటల్ టెక్నాలజీ కింద డ్రోన్ల వినియోగంపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి రైతులకు అవగాహన కల్పిస్తున్నామని, నానో టెక్నాలజి పరొశోధనలు కార్యరూపం దాల్చేందుకు లండన్‌కు చెందిన కంపెనీతో అవగాహన ఒప్పందం కుదుర్చుకునేందుకు చర్చలు జరుగుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ సలహాదారు టి. తిరుపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయ అభివద్ధిలో వ్యవసాయ విశ్వవిద్యాలయ కషిని అభినందించారు. ప్రధాన పంటలైన వరి, వేరుశనగ కంది, ఇతర అపరాలలో నూతన రకాలను రైతు భరోసా కేంద్రాల (ఆర్.బి.కె)లో రైతులకు చేరవేయాలన్నారు. అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహాదారు సుకుమార్ రెడ్డి, నెల్లూరు జిల్లా వ్యవసాయ సలహాదారు నిరంజన్ బాబురెడ్డి మాట్లాడుతూ రసాయన ఎరువుల వినియోగం తగ్గించాలని, బొప్పాయి మరియు అరటి తెగుళ్ల నివారణపై అవగాహన కల్పించాలన్నారు. విస్తరణ సంచాలకులు డా. ఎ. సుబ్బరామిరెడ్డి, దక్షిణ మండలంలోని ఐదు జిల్లాల వ్యవసాయ సలహామండలి అధ్యక్షులు, ఐదు జిల్లాల వ్యవసాయశాఖ, అనుబంధ శాఖ అధికారులు, ఆర్.ఇ.ఎ.సి రైతు సభ్యులు, అభ్యుదయ రైతులు, సహ పరిశోధనా సంచాలకులు డా. సి. రమణ, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

వైసీపీ బలోపేతానికే 'మా నమ్మకం.. నువ్వే జగన్'

ప్రజాశక్తి -కోట: రానున్న ఎన్నికల్లో వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా మళ్లీ గెలిపించుకోవడానికి 'మా నమ్మకం.. నువ్వే జగన్' కార్యక్రమాన్ని చేపట్టారని.. వైసీపీ బలోపేతానికి కషి చేస్తామని ఆ పార్టీ మండల కన్వీనర్ పలగాటి సంపత్ కుమార్‌రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి అన్నారు. కొక్కుపాడు గ్రామంలో కార్యక్రమాన్ని నిర్వహించి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గూడూరు టౌన్ : ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని వైసీపీ మండల కన్వీనర్ దాసరి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం గూడూరు పట్టణ పరిధిలోని ఒకటో సచివాలయం పరిధిలో వైసీపీ కన్వీనర్ ఆధ్వర్యంలో ఇంటింటికీ 'మా నమ్మకం.. నువ్వే జగన్' కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల పక్షపాతి జగన్ అని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు షేక్ బాబు, ధనమ్మ, గృహ సారథులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-కోట: మండలంలోని చిట్టేడు గిరిజన సంక్షేమ గురుకుల(బాలురు) పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి గాను ఇంగ్లిష్ మీడియంలో 5, 6, 7, 8, 9 తరగతులలో మొత్తం 401 ఖాళీల ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సోమవారం పాఠశాల ప్రిన్సిపల్ శుభకర్ తెలిపారు. విశాలమైన తరగతి గదులు, డిజిటల్ విద్యా బోధన, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, విశాలమైన క్రీడామైదానం, రుచికరమైన భోజనం, ఉచిత వసతి, క్రమశిక్షణతో కూడిన ఆటలు, విద్యా బోధన తమ పాఠశాలలోని ప్రత్యేకతలుగా ఆయన పేర్కొన్నారు. పూర్తి వివరాల కోసం పాఠశాలలో సంప్రదించాలని తెలిపారు.

24న గురుకుల పాఠశాలలో ప్రవేశ పరీక్ష

పుత్తూరు టౌన్: గోపాలకృష్ణాపురంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి ఐదో తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకున్నవారికి ఈనెల 24న ప్రవేశ పరీక్ష జరుగుతుందని ఆ కళాశాల ప్రిన్సిపల్ సుమిత్రాదేవి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఐదో తరగతి ప్రవేశ పరీక్ష ఉదయం 10 నుంచి 12 గంటల వరకు జరుగుతుందని, విద్యార్థులు ఆదివారం ఉదయం తొమ్మిది గంటలలోపు పాఠశాల ఆవరణలోకి చేరుకోవాలని సూచించారు. అలాగే ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశం కోరుతూ దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు ప్రవేశ పరీక్షకు హాజరు కావాలని తెలిపారు. అభ్యర్థులు హాల్‌టిక్కెట్ , ఆధార్ కార్డు జిరాక్స్‌లు తీసుకురావాలని కోరారు.

నెరబైలులో మోహిత్‌రెడ్డికి ప్రజాదరణ

ప్రజాశక్తి-యర్రావారిపాలెం: చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా చివరిగా నెరబైలు పంచాయతీలో సోమవారం చేపట్టారు. పంచాయతీకి మోహిత్ రెడ్డి రాకతో ఎంపీటీసీ సుధాకర్‌రెడ్డి తన పార్టీ శ్రేణులతో కలిసి ఘనంగా స్వాగతం పలికి గజమాలతో సత్కరించారు. అనంతరం పంచాయతీలో బండమీద కమ్మపల్లిలో టిడిపికి చెందిన పదిమంది వైసిపి పార్టీలో చేరడంతో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ అభివృద్ధికి ప్రతిఒక్కరూ కష్టపడి పని చేయాలని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను కోరారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ దేవేంద్ర, ఎంపీటీసీ తిమ్మాడి సుధాకర్ రెడ్డి, మండల పార్టీ ఇన్‌ఛార్జి చెంగలరెడ్డి, నాగార్జునరెడ్డి, జయంతు, రెడ్డప్పరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వారంలో రెండు లివర్ మార్పిడి ఆపరేషన్లు

- తక్కువ ఖర్చుతో చేసిన నరువి హాస్పిటల్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఒకే వారంలో రెండు లివర్ మార్పిడి ఆపరేషన్లను విజయవంతంగా చేసి అరుదైన ఖ్యాతిని నరువి హాస్పిటల్ సొంతం చేసుకుంది. తమిళనాడు రాష్ట్రం వేలూరు జిల్లాలోని నరువి ఆసుపత్రిలో ఒకే వారంలో రెండు లివర్ మార్పిడి ఆపరేషన్లు చేసినట్లు సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆసుపత్రి ఛైర్మన్ జీవీ సంపత్ తెలిపారు. ప్రపంచ స్థాయి ఆరోగ్య రక్షణ గమ్యాలలో నరువి ఒకటన్నారు. అతి తక్కువ కాలంలోనే తమిళనాడు ప్రభుత్వం నుంచి అవయవ మార్పిడికి అనుమతి పొందామన్నారు. ఒకే వారంలో ఇద్దరు రోగులు స్మిత, రవీంద్రన్‌లకు లివర్ మార్పిడి చికిత్స విజయవంతంగా చేశామని, ఇప్పుడు వారు ఆరోగ్యంగా ఉన్నారన్నారు. వీరిరువురికి వారి కుటుంబ సభ్యులు అవయవ దానం చేశారన్నారు. నరువి ఆసుపత్రికి ఎన్ఎబీహెచ్ గుర్తింపు కలిగి ఉందని, అన్ని సర్జరీలు చేయడానికి నిపుణులు ఉన్నారన్నారు. ఆసుపత్రిలో 150 మంది వైద్యులు, 300 మంది నర్సులు, వెయ్యి మంది సిబ్బంది 24 గంటల ఎమెర్జెన్సీ సేవలు అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైస్ ఛైర్మన్ అనితా సంపత్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ పాల్ హెన్రీ, డాక్టర్ అరవిందన్ నాయర్, జాకబ్ జోస్, మణిమారన్, నితిన్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలనలో ప్రజలకు కష్టాలే..!



ప్రజాశక్తి-గూడూరు: గూడూరు రెండో పట్టణంలోని ఎం.వి.నగర్‌లో మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో 'ఇదేమి ఖర్మ.. మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమి దెబ్బకు జగన్ మోహన్‌రెడ్డి మైండ్ బ్లాంక్ అయ్యిందన్నారు. ఆ భయంతోనే 'మా నమ్మకం.. నువ్వే జగన్' అంటూ కొత్త కార్యక్రమాలు ప్రారంభించారని తెలిపారు. సొంత కుటుంబ సభ్యులే నమ్మని జగన్‌మోహన్‌రెడ్డిని జనం ఎందుకు నమ్మాలి అన్నారు. రాష్ట్రంలో అప్పులు తప్ప అభివృద్ధి లేదన్నారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ వైపే ప్రజలు ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అసైన్డ్ భూములు వైసీపీ నాయకులకేనా..?

బాలాయపల్లి: అసైన్డ్ భూములు వైసీపీ నాయకులకే కేటాయించడం.. పేదలకు అన్యాయం చేయడం దారుణమని మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణనాయుడు అన్నారు. సోమవారం మండలంలోని సుబ్రమణ్యం గ్రామంలో 'ఇదేం ఖర్మ.. మన రాష్ట్రానికి' కార్యక్రమం చేపట్టారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో రహదారులు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలా మందికి పెన్షన్లు తొలగించారని, అభివద్ధిని పట్టించుకోవడం లేదన్నారు. సంక్షేమ పథకాల పేరిట రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చారని వాపోయారు. ఇంటింటికీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను వివరించారు. రానున్న ఎన్నికల్లో వైసీపీని ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అసైన్డ్ భూములు పేదలకు ఇవ్వకుండా ధనికులకే భూములు ఇస్తున్నారని..పేదలకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోమని..తహశీల్దారు ఎక్కడ ఉన్నా.. జైలుకు పంపుతామని హెచ్చరించారు. మాజీ మండల పార్టీ అధ్యక్షుడు రాయి మస్తాన్‌నాయుడు, కీరవాణి రామచంద్రనాయుడు, నాయకులు సీసీ నాయుడు, సి.వి.కె నాయుడు, రాయి సత్యంనాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు దాసరి రాజగోపాల్ నాయుడు, జడపల్లి కోటేశ్వరరావు, దాసరి కోటి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రేపు కడగుంటలో 'గడప గడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి-బాలాయపల్లి: గడప గడపకు మన ప్రభుత్వం విజయవంతం చేయాలని ఎంపీపీ భాస్కర్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మండల పరిషత్తు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 19న కడగుంట, 20న నిండలి గ్రామ పంచాయతీలలో జరుగుతుందన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఆరా తీయాలన్నారు. వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉండాలని కోరారు.

నేరాలు - ఘోరాలు

నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యుల సంఘానికి నూతన కార్యవర్గాన్ని ఎన్నిక చేసుకున్నట్లు ఆ సంఘం నూతన అధ్యక్షులు ఆచార్య పి. ఆదినారాయణ రెడ్డి తెలిపారు. నూతన కార్యవర్గం అధ్యక్షులుగా ఆచార్య పి. ఆదినారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఆచార్య ఉగ్రాణం చంద్రశేఖర్‌రెడ్డి, కార్యదర్శిగా ఆచార్య వీఆర్సీ కష్ణయ్య, జాయింట్ సెక్రటరీగా ఆచార్య టి. వెంకటేశ్వర్లు, ట్రెజరర్ గా ఆచార్య ఎస్. శ్రీనాథ్ కార్యవర్గ సభ్యులుగా ఆచార్య ఎం. హనుమంతరావు, ఆచార్య దయాకర్‌రెడ్డి, ఆచార్య వి.బాలకష్ణనాయుడు, ఆచార్య మునిరత్నమ్మ, ఆచార్య కె.కృష్ణయ్య ఆచార్య ఎన్.బాలఎరుకలరెడ్డి ఎన్నికయ్యారని వెల్లడించారు. నూతన సంఘం కార్యవర్గం మాట్లాడుతూ తాము ఎల్లప్పుడూ విశ్రాంత ఆచార్యుల సంక్షేమం కోసం వారికి రావాల్సిన బెనిఫిట్స్ తరపున వచ్చేందుకు కృషి చేస్తామని అన్నారు. ఎస్వీయూ ఉప కులపతి ఆచార్య కే. రాజారెడ్డిని కలిసి తమ కార్యవర్గం గురించి వెల్లడించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య కె. రాజారెడ్డి మాట్లాడుతూ వర్సిటీ తరపున విశ్రాంత ఆచార్యులకు ఎల్లప్పుడూ తమ సహాయ, సహకారాలు ఉంటాయని వెల్లడించారు.

దుర్గసముద్రంలో ఎన్ఎస్ఎస్ సేవలు

ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ యూనిట్ -15, దత్త గ్రామమైన దుర్గసముద్రంలో ఏప్రిల్ 17 నుంచి 23 వరకు జరుగనున్న ప్రత్యేక శిబిరం కోసం వాలంటీర్లుగా ఇంజినీరింగ్ ఈసీఈ విభాగం విద్యార్థులకు మొదటి రోజు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంజినీరింగ్ కాలేజీ డైరెక్టర్ ఆచార్య మల్లికార్జున విచ్చేసి వాలంటీర్లకు శిబిరం ప్రాముఖ్యత, విద్యార్థుల పాత్ర గురించి వివరించారు. ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ ఆచార్య కాత్యాయని పాల్గొని శిబిరం ఏర్పాటు చేయడానికి ముఖ్య ఉద్దేశాన్ని విద్యార్థులకు వివరించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డా.డి.యువశ్రీ పాల్గొని శిబిరంలో విద్యార్థులు నిర్వహించాల్సిన కార్యక్రమాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఈసీఈ ఇన్‌ఛార్జి బి.మాధవి, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీరాముని సేవలో ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

ప్రజాశక్తి-కోట: కోట మండలంలోని రాఘవపురం గ్రామంలో శ్రీరాముల కల్యాణంలో గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు పాల్గొన్నారు. కేశవరం వైసీపీ నాయకులు శ్రీరామ్ గురుస్వామి, చిట్టెడు సొసైటీ ఛైర్మన్ ఉలవకాయల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నందీశ్వరుడికి ప్రదోష పూజలు

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పట్టణంలోని శ్రీ కామాక్షి సమేత శ్రీ సదాశివేశ్వర ఆలయంలో సోమవారం ప్రదోషకాల పూజలు వైభవంగా నిర్వహించారు. సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు ప్రదోష నందీశ్వరుడికి విశేష అభిషేకాల అనంతరం ఏకకాలంలో శివునికి, నందికి హారతులు ఇచ్చారు. ప్రదోషకాల పూజకు మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు మురళీ గురుకుల్ నందీశ్వరునికి పూజలు నిర్వహించారు. ఆలయ ఛైర్మన్ కొడగంటి రమేష్‌బాబు, శివుని స్వచ్ఛంద సేవకులు మణి, సతీష్, హరి పాల్గొన్నారు.

సప్తగిరికాలనీలో 'మీ ఇంటికి.. మీ పులివర్తి నాని'



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): గత ఐదు రోజులుగా మంగళం పరిధిలోని సప్తగిరి కాలనీ పంచాయతీలో టిడిపి చిత్తూరు పార్లమెంట్ అధ్యక్షులు, చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని చేపట్టిన 'మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని' సోమవారంతో పూర్తయింది. ఐదు రోజులుగా ప్రతి ఇంటికి వెళ్లి అధికార పార్టీ వైఫల్యాలను ప్రజలకు తెలియజేస్తూ రానున్న 2024 ఎన్నికల్లో చంద్రగిరి నియోజకవర్గానికి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేయనున్నానని మద్దతు ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పూర్తిస్థాయిలో అభివద్ధి కావాలంటే చంద్రబాబు నాయకత్వాన్ని బలపరచాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, మంగళం పరిధిలోని తిరుమల నగర్, మంగళం, రణధీరపురం, సప్తగిరి కాలనీ గ్రామపంచాయతీల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE XI ADDITIONAL DISTRICT JUDGE CUM MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL ::PILER
M.V.O.P. NO. 21/2015

Thota Ravi.
...Petitioner
Vs
APSRTC and 3 Others.
...Respondents

NOTICE TO RESPONDENT NO.3

R-3) P.Akkamma, W/o Late Peddamallaiah, R/at D.No.20-3-5/B, Opp. Municipal Park, Sivajyothi Nagar, Tirpati Town & Urban Mandal, Chittor District.

Please take notice that the above petition is filed against you seeking compensation and the same is posted to 28-04-2023 for your appear-anec. Hence, you are requested to appear either in person or through Advocate on 28-04-2023 at 10.30 AM and file your objections if any. Otherwise, the matter will be decided ex-parte.

//By Order of the Court//
M.BHAVANI SANKARA
Advocate for Petitioner
PILER- 517214.